## 'రాష్ట్రీయ బాల పురస్కార్' దరఖాస్తుల గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు బాలబాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తెలిపారు. దరఖాస్తుల గడువు ఈనెల 31 వరకు పొడిగించినట్లు చెప్పారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చుని, 18 ఏళ్లలోపు బాలబాలికలు ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్, టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచిన బాలలు http://awards.gov.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు సుబేదారిలోని బాలరక్షా భవన్ సెకండ్ ఫ్లోర్ ఆసుంతా భవన్ లేదా కలెక్టరేట్‌లో సంప్రదించాలని కోరారు.

## ధర్నాకు తరలిన రైతులు

దామెర, ఆగస్టు 24 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆత్మకూరులో రైతు రుణమాఫీ ధర్నాలో పాల్గొనేందుకు శనివారం ద్విచక్రవాహనాలపై స్వచ్ఛందంగా తరలివెళ్లారు. పులుకుర్తి, ఊరుగొండ, దామెర, వెంకటాపురం, పసరగొండ, దుర్గంపేట, సీతారాంపురం, ల్యాదెళ్ల, ఓగులాపురం, తక్కళ్లపహాడ్ గ్రామాలకు చెందిన రైతులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB. No. 45 of 2023
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited
Karimnagar Branch ...Disputant
AND
Rangu Sampath & Others ...Opponents
**NOTICE**
To,
**Opponent No.2. Vemula Ravi Kumar, S/o.Satyanarayana, H.No. 1-1-1644, Venkatadri Nagar, Khajipet, Dist: Warangal.**
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above dispute is posted on **25 SEP 2024** for your appearance. On that day you have to appear in person at 11:00 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

# జిల్లాకు 'ఫీవర్'

- విజృంభిస్తున్న సీజనల్ జ్వరాలు
- ఇంటింటా సర్వేలో గుర్తింపు
- 5 వేల మందికి పైగా ఫీవర్ బాధితులు
- పెద్దాస్పత్రులకు 3వేలకు పైగా జ్వర పీడితుల సిఫారసు
- 39 మందికి డెంగీ, 3 టైఫాయిడ్ కేసులు

పెద్దమ్మగడ్డలో ఇంటింటా జ్వర సర్వే చేస్తున్న ఆశ కార్యకర్తలు

వరంగల్, ఆగస్టు 24 : వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన ఇంటింటా జ్వర సర్వేలో జ్వర బాధితుల లెక్కలు తేలుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా ఆరోగ్య సిబ్బంది సర్వే చేస్తున్నారు. అనేక గ్రామాల్లో వందల సంఖ్యలో బాధితులు వెలుగు చూస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ సుమారు 2,76,702 గృహాల్లో సుమారు 6లక్షల 75వేల మందికి పైగా సర్వే చేశారు. సుమారు 5,559 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. జిల్లాలో ఇప్పటివరకు 39మంది డెంగీ, ముగ్గురు టైఫాయిడ్ జ్వరం బారిన పడినట్లు తెలిపారు. మరో 3,355 మంది జ్వర బాధితులను పెద్దాస్పత్రులకు వెళ్లాలని వైద్యులు సూచించారు. గ్రామాలతోపాటు స్లమ్ ఏరియా ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెప్పారు.

**పల్లె దవాఖానల్లో డాక్టర్ల కొరత**

సీజనల్ జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో డాక్టర్ల కొరతతో పల్లె, బస్తీ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. చిన్న, చిన్న రోగాలకు ప్రాథమిక వైద్యం అందించాలనే లక్ష్యంతో గ్రామాల్లో పల్లె దవాఖానలు, స్లమ్స్‌లో బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశారు. ప్రతి హస్పిటల్‌లో డాక్టర్‌తోపాటు ఒక స్టాఫ్‌నర్స్, సపోర్టింగ్ స్టాఫ్‌ను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించారు. జిల్లాలో 3 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయగా, అందులో రెండింటిలో డాక్టర్లు లేకపోవడం గమనార్హం. ఇన్‌చార్జి డాక్టర్లను నియమించామని వైద్య అధికారులు చెబుతున్నప్పటికీ వారు ఎప్పుడు వస్తారో తెలియదని స్థానికులు చెబుతున్నారు. జిల్లాలో 63 పల్లె దవాఖానలు ఏర్పాటు చేయగా, ఆరింటిలో డాక్టర్లు లేరు. ఆయా పల్లె దవాఖానల్లో ఏఎన్ఎం, ఆశవర్కర్లే వైద్యసేవలు అందిస్తున్నారు. వీరు సర్వే ద్వారా గుర్తించి జ్వర బాధితులకు పరీక్షలు నిర్వహించి పెద్దాస్పత్రులకు సిఫారసు చేస్తున్నారు.

**ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు**

వ్యాధుల బారిన పడిన పల్లెలను గుర్తించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఇంటింటా జ్వర సర్వేలో గుర్తించిన గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యంగా డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో గ్రామ పంచాయతీల సహకారంతో ప్రత్యేక పారిశుధ్య పనులను చేయిస్తున్నామని చెబుతున్నారు. నగరంలో గ్రేటర్ కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్నట్లు తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి**

కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి

పరకాల, ఆగస్టు 24 : పరకాల మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నూతన మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కానీ అధికారులు అనుకున్న స్థాయిలో విధులు నిర్వర్తించడం లేదన్నారు. పరకాల మున్సిపాలిటీకి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. పట్టణంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంతోపాటు కొత్త పనుల ప్రణాళికలు రూపొందించాలని, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమిషనర్ నర్సింహ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌రాజ్‌యాదవ్

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నెరవేర్చాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. దేశమంతా సర్వేచేసి ఎవరి వాటా వారికి కేటాయించాలని, బీసీల హక్కుల సాధనకు పోరాటాలు చేస్తామన్నారు. ఆదివారం బీపీ మండల్ జయంతి సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో బీసీల సమర శంఖారావం-బీసీల మేధోమథనం సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి మండల్ మనమడు సూరజ్ యాదవ్, వివిధ పార్టీల మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ సభ్యులు భాస్కర్, విజయబాబు, దారం జనార్దన్, కృష్ణ బెనర్జీ, వేణుమాధవ్‌గౌడ్, తాడిశెట్టి క్రాంతికుమార్, పులి రజినీకాంత్ ముదిరాజ్, గుర్రపు రవీంద్రగౌడ్, గొల్లపెల్లి వీరస్వామి, గోలి సుధాకర్, బుద్దె వెంకన్న, మాచర్ల శరత్‌చంద్ర, పోలపల్లి రామ్మూర్తి, గండ్రకోట రాకేశ్‌యాదవ్, నలబోల రవికుమార్, కృష్ణయాదవ్, మహేందర్ పాల్గొన్నారు.

**కృష్ణాష్టమి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ**

న్యూశాయంపేట : హంటర్ రోడ్డులోని వేద కన్వెన్షన్ హాల్‌లో కృష్ణాష్టమి వేడుకల పోస్టర్‌ను యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్‌తో కలిసి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఈ నెల 26న హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్‌లో గొల్ల-కురుమ సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ కూతురి రిసెప్షన్

మడికొండ, ఆగస్టు 24 : మడికొండలోని రెడ్డి కన్వెన్షన్‌లో శనివారం ఎస్ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ సంతోశ్‌రెడ్డి ప్రథమ కుమార్తె సంజన-గౌతమ్ రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకులు, వ్యాపారవేత్తలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.


వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దంపతులు

## మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : హనుమకొండలోని ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి విద్యార్థుల్లో ఒత్తిడి, అలసట, ఆందోళన తగ్గించడానికి, ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. జిల్లా మానసిక వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా ప్రభుత్వ సైక్రియాటిస్ట్ ప్రహసిత్ మాట్లాడుతూ.. విద్యార్థులు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు.

## మర్కజీ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వృత్తి విద్యా కోర్సు శిక్షకురాలు శిరీష ఆధ్వర్యంలో కొత్తవాడలోని చేనేత వస్త్ర పరిశ్రమ, ఉత్పత్తులను పరిశీలించేందుకు వెళ్లారు. 9,10 తరగతుల అమ్మాయిలు కొత్తవాడకు వెళ్లి మగ్గాలపై చేనేత కార్మికులు నేస్తున్న శతరంజీలను పరిశీలించారు. వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వస్త్రాలు, శతరంజీల ప్రత్యేకతలను నమోదు చేసుకున్నారు. క్షేత్ర పర్యటనలో 60 మంది బాలికలతో పాటు ఉపాధ్యాయుడు పాశం రాజిరెడ్డి ఉన్నారు.

## దివ్యాంగుల ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : ప్రతినెల నాలుగో శనివారం దివ్యాంగుల కోసం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణిలో 5 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా సంక్షేమ అధికారి రాజమణి తెలిపారు. అందులో 3 దరఖాస్తులు ఉపాధి కల్పనకు, ఒకటి అంత్యోదయ కార్డు, ఒకటి సహాయ ఉపకరణం కోసం వచ్చాయని, ఆయా దరఖాస్తులను సంబంధించిన శాఖలకు పంపించినట్లు ఆమె పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని త్వరగా ఏర్పాటు చేయాలి

వరంగల్, ఆగస్టు 24 : కాకతీయ విశ్వ విద్యాలయంలోని లా కాలేజీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో జాప్యం చేస్తే సహించేది లేదని కుల్సా మాజీ ఉపాధ్యక్షుడు సిలివేరి మనోహర్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించి నెలల గడుస్తున్నా విగ్రహం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. 6 నెలల క్రితం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కమిటీ నియమించినా ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సభ్యులు స్పందించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : పశ్చిమ నియోజకవర్గంలోని 5వ డివిజన్ కొత్తూరు జెండాలో రూ.40లక్షలతో అంతర్గత రోడ్లు, సీసీ డ్రెయిన్, రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక కాలనీవాసులతో ముచ్చటించారు. రోడ్డు నిర్మాణంలో ప్రజల సహకారం ఉండాలని, పనులకు ఆటకం లేకుండా చూడాలని కోరారు. పనులను సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. డివిజన్‌లో నీళ్ల(పాత పైపుల వల్ల) సమస్య ఉందని మహిళలు తెలుపగా, వెంటనే మరమ్మతులకు నిధులను కేటాయించారు. కార్పొరేటర్ పోతుల శ్రీమన్నారాయణ, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షురాలు స్రవంతి, నాయిని లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో డీఈవో తనిఖీలు

ధర్మసాగర్, ఆగస్టు 24 : మండలంలోని దేవునూరు, ధర్మసాగర్ జడ్పీ ఎస్ఎస్, ప్రాథమిక పాఠశాల్లో శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి తనిఖీలు చేశారు. విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యార్థుల సంఖ్య, తరగతి గదులను పరిశీలించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం బోధన అభ్యసనలను తనిఖీ చేశారు. క్వాలిటీ కంట్రోల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ ఉన్నారు.

## వర్సిటీ ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సు 65కు పెంచాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల సంఖ్య తగ్గిపోతున్నదని, ప్రస్తుతం ఉన్న ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 65కు పెంచి నూతన అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టాలని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్శిటీ టీచర్స్(ఆకుట్) బాధ్యులు హైదరాబాద్‌లో వేం నరేందర్‌రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, మామిడాల ఇస్తారి, ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ బ్రహ్మేశ్వరీ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ధర్మసాగర్, ఆగస్టు 24 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో అధికారులు నిస్వార్థంగా పని చేయాలని సూచించారు. త్వరలోనే అర్హులైన వారందరికీ రుణమాఫీ చేస్తామని తెలిపారు. మండల పరిధిలో 24 మందికి, వేలేరు మండల పరిధిలో నలుగురికి మొత్తం 28 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 43 మందికి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## సఖీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


అవగాహన కల్పిస్తున్న కేర్ వర్కర్లు హరిత, వినీల

హసన్‌పర్తి, ఆగస్టు 24 : సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖీ వన్‌స్టాప్ సెంటర్ వారు భీమారంలోని జాగృతి జూనియర్ కళాశాలలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేస్ వర్కర్లు హరిత, వినీల మాట్లాడుతూ.. సఖీ వన్ స్టాప్ సెంటర్ ద్వారా పోలీస్, వైద్యం, న్యాయ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. వరకట్నం, లైంగిక వేధింపులు, పని చేసే చోట వేధింపులు ఉన్నట్లయితే టోల్‌ఫ్రీ నంబర్ 181, 0870 2452112 సమాచారం ఇవ్వాలన్నారు.


చెక్కు అందజేస్తున్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్, మంత్రి పొన్నం

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : ఆర్టీసీ ఉద్యోగి సంపత్‌కుమార్ విద్యుత్ షాక్‌తో మృతిచెందగా, అతడి కుటుంబానికి చెక్కు అందజేశారు. శనివారం హైదరాబాద్ ఆర్టీసీ కల్యాణ మండపంలో మృతుడి కుటుంబానికి రూ.కోటి బీమా చెక్కును ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, మంత్రి పొన్నం ప్రభాకర్ అందించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ హెడ్ అరుణ్‌కుమార్, రీజినల్ హెడ్ సత్యం పలుగుల పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో అడ్డంకుల నియంత్రణకు జనరేటర్ల ఏర్పాటు

**మేయర్ గుండు సుధారాణి**

వడ్డేపలి ఫిల్టర్‌బెడ్‌ను పరిశీలిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, ఆగస్టు 24 : అండర్ రైల్వేగేట్, రాంపూర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అడ్డంకులను నియంత్రించేందుకు జనరేటర్, సంపు ఏర్పాటు చేయాలని మేయర్ గుండు సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్‌తోపాటు ధర్మసాగర్ 60 ఎంఎల్‌డీ పైన్‌లైన్‌కు గల సంప్ హౌస్‌ను పరిశీలించారు. అమ్మవారిపేట, భట్టుపల్లి ప్రాంతాల్లో పర్యటించి తాగునీటి సరఫరా సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతానికి తాగునీటిని అందించే ధర్మసాగర్ నుంచి వచ్చే ప్రధాన పైప్‌లైన్ వాల్వ్‌ను పరిశీలించారు. కరెంట్ పోతే నీటి సరఫరా నిలిచిపోతున్న నేపథ్యంలో దాన్ని అధిగమించేందుకు జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. రాంపూర్ ఎత్తయిన ప్రాంతంలో ఉండడంతో తాగునీటి సరఫరా సరిగా కావడం లేదని, రాంపూర్ 800 కేఎల్ ట్యాంక్ వద్ద సంపు ఏర్పాటు చేసి మోటర్ల ద్వారా ఈఎస్ఎల్ ఆర్‌లోకి నీటి పంపింగ్ చేయాలని సూచించారు. వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ జోన్‌లో పర్యటించిన మేయర్ పబ్లిక్ హెల్త్ శాఖ గతంలో నిర్మించిన ఫిల్టర్‌బెడ్‌లో మిషన్ భగీరథ పనుల్లో సంప్‌నకు కనెక్షన్ ఇవ్వకపోవడంతో నిరుపయోగంగా ఉందన్నారు. సంపునకు వెంటనే స్లాబ్ నిర్మించి మోటర్ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. కాజీపేట, గోపాల్‌పూర్ ప్రాంతాల తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని అన్నారు. కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, డీఈలు సంతోష్‌బాబు, సారంగం, రాజ్‌కుమార్, ఏఈలు ముజామిల్, సంతోష్ పాల్గొన్నారు.

**ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని మేయర్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలోని 66 డివిజన్ల భూ యజమానులు భూ క్రమబద్ధీకరణకు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించాలన్నారు. పూర్తి సమాచారం సేకరించి ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇన్‌చార్జి సీపీ రవీంద్ర రాడేకర్, మేనేజర్ రమేశ్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అనిల్, శ్రీకాంత్, రోజా, అవినాశ్, వెంకటరమణ పాల్గొన్నారు.

## విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

జ్యోతి వెలిగిస్తున్న చైర్మన్ తిరుమల్‌రావు, ప్రమోద్, వినయ్‌కుమార్

హసన్‌పర్తి, ఆగస్టు 24: విద్యార్థులు చదువుతోపాటు స్కిల్స్‌ను డెవలప్ చేసుకోవాలని టెక్ట్ ఆప్టిమా సీఈవో ప్రమోద్ చాడ, ఇంటలెక్ట్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ కుమార్ సూచించారు. భీమారంలోని ఎస్వీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శనివారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రమోద్, వినయ్‌కుమార్, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు స్కిల్స్ డెవలప్ చేసుకొని, ఇంగ్లిష్, హిందీ, ఇతర భాషలపై పట్టు సాధిస్తే కంపెనీ ప్లేస్‌మెంట్‌లో ఉపయోగపడుతుందన్నారు. చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకులం విద్యార్థులు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు

మడికొండ, ఆగస్టు 24 : మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపా రు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో సీనియర్స్ విభాగంలో ప్రతిభ కనబర్చిన పవన్ తేజ, ఆనంద్, మహోన్నత్, జూనియర్స్ విభాగంలో కీర్తన్‌రాజ్, అశ్వంత్, మహేశ్వర్, చందర్, అజిత్ కుమార్ సెప్టెంబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ప్రిన్సిపాల్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వీరాచారి, పీడీ రమేశ్, పీఈటీ నిరంజన్, జూనియర్ ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి సరిత

భీమదేవరపల్లి, ఆగస్టు 24 : ముల్కనూరులోని ముదిరాజ్ కాలనీలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ వైద్యాధికారి సరిత రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. హోమియో సిబ్బంది రమేశ్, శ్రీనివాస్, పుతిలి పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణీ

నోటుబుక్స్ పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

మడికొండ, ఆగస్టు 24 : మడికొండలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో శనివారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వయోవృద్ధుల కన్ఫర్మేషన్ సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్ఎం మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ దామెర నరసయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండలాధ్యక్షుడు మూల ఐలయ్య, కార్యదర్శి తీరాల యుగంధర్, సంయుక్త కార్యదర్శి మార్క రవీందర్, కార్యవర్గ సభ్యులు గంటి సాంబయ్య, లింగయ్య పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

**సీపీ అంబర్ కిశోర్ ఝూ**


ప్రసంగిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝూ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 24 : విద్యార్థులు లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సీపీ అంబర్ కిశోర్ ఝూ సూచించారు. బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఐదు రోజు ల ఇండక్షన్ ప్రోగ్రాం నిట్ ఆడిటోరియంలో ముగిసింది. క్యాంపస్‌లోని లైబ్రరీ, హెల్త్ సెంటర్, క్లబ్, విద్యా నియమాలు, నిబంధనలను విద్యార్థులకు పరిచయం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీ మాట్లాడుతూ తాను నిట్‌లో ఇంజినీరింగ్ చదివినప్పటి నుంచి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ శ్రీనివాసాచార్య ఇన్‌స్టిట్యూట్‌లోని వనరులపై విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడానికి ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించినట్లు తెలిపారు. ఐదు రోజుల కార్యక్రమంలో దాదాపు 1100మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**విద్యార్థుల వ్యవహార శైలిపై పర్యవేక్షించాలి**

సుబేదారి: విద్యార్థుల వ్యవహార శైలిపై కళాశాల యజమాన్యాల నిరంతర పర్యవేక్షణ ఉండాలని సీపీ అంబర్ కిశోర్‌ఝూ ఆదేశించారు. శనివారం హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో డిగ్రీ, ఇంటర్ కళాశాలల యజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి మత్తుకు బానిస కాకుండా యాజమాన్యాలు శ్రద్ధ తీసుకోవాలని, మత్తు పదార్థాల నియంత్రణకు యాంటీ డ్రగ్స్ విభాగం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల వ్యక్తి గత శైలిలో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే కళాశాల యాజమాన్యాలు తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. హాస్టల్స్, క్యాంటీన్, టీ షాప్‌లో తనిఖీలు చేయాలన్నారు. సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, ఏసీపీలు జితేందర్, తిరుమల్ పాల్గొన్నారు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**

★ ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను. Cell: 8121225656, 8885558638.
NTW-000

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

**CHANGE OF NAME**

★ I, **MOHAMMED MUJAHID ALI** (New Name) previously called **MOHAMMED MUJAHED ALI** (Old Name) H.No. 4-8-52, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist-506001. T.S, and solemnly declare.
NTW-000

**CHANGE OF NAME**

★ I, **ABDUL GAFOOR** (Old Name) S/o **MUNNU MIYA** R/o H.No. 9-3-54, Charbowli, Warangal, Warangal Dist.-506002, T.S, Have Changed my name as **MUNNU MIYA ABDUL GAFOOR** (New Name) and solemnly declare.
NTW-000

**PLOTS FOR SALE**

★ వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-000

★ క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

★ హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్లు అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

**TO-LET**

★ 3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565